నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్ మంగళవారం 24 । జూన్, 2025

# సాయి తేజ బోర్వెల్స్‌ను ప్రారంభించిన టీడీపీ మండల అధ్యక్షుడు మిల్లు బాబు

**దెందులూరు జూన్ 22 నవభూమి** రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా అతి తక్కువ ధరలకే నాణ్యతతో వ్యవసాయ క్షేత్రాల్లో బోరులు వేసి రైతులకు సహాయ సహకారాలు అందిస్తున్న తెలుగుదేశం పార్టీ యువ నేత గాలగుడెం గ్రామానికి చెందిన సాయి తేజ బోర్వెల్స్ అధినేత పూజారి రాజశేఖర్ మరింత అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు, జనసేన నాయకులు గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు అన్నారు. సోమవారం దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన టిడిపి యువ నేత పూజారి రాజశేఖర్ నూతనంగా ఏర్పాటుచేసిన సాయి తేజ బోర్వెల్స్ ను ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు దోరేపల్లి రమేష్ లతో కలిసి మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు టీడీపీ నాయి బ్రాహ్మణ సేవా సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ,వీరంకి రామకృష్ణ,పూజారి సీతారాం, పూజారి టాగూర్, పూజారి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు



## గాలాయగూడెంలో గాలి దుమ్ముకు తాడిచెట్టు పడి పెండ్లి ఇస్సాకు గాయాలు



**దెందులూరు జూన్ 22** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన పెండ్లి ఇస్సాకు తాడిచెట్టు ఇంటిపై పడి గాయాలయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి గాలాయగూడెం లోని తన ఇంట్లో పెండ్లి ఇస్సాకు తన భార్య, మనవరాలతో కలిసి తన ఇంట్లో రాత్రి నిద్ర పోయే సమయంలో గాలి దుమ్ము వచ్చి పక్కనున్న తాడిచెట్టు ఇంటిపై పడడంతో ఇల్లు ధ్వంసం అవడంతో పాటుగా ఇస్సాకుకు కాలు తలకు బలమైన గాయాలయ్యాయి. భార్య మనవరాలకు స్వల్ప గాయాలు కాగా ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది ఉన్న పూరి ఇలు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఇస్సాకు కుటుంబం వేడుకుంటుంది. వీరిని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు పంచాయతీ వార్డు మెంబర్ మహేష్ లు పరామర్శించారు

## పెళ్లుబిక్కిన యువత ఆగ్రహం..ఏలూరులో హోరెత్తిన యువత పోరు







**దెందులూరు జూన్ 23 నవభూమి** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా చంద్రబాబు మోసం చేశారని యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు"చంద్రబాబు అబద్ధపు హామీలను నిలదీస్తూ రాజా ఘాటుగా స్పందించారు..అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన యువతను ఉద్దేశిస్తూ...జక్కంపూడి రాజా మాట్లాడుతూ."నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఏవి? ఉపాధి ఎక్కడ? ప్రభుత్వంలోకి వచ్చి వెంటనే తన కొడుక్కి మంత్రి పదవి ఇచ్చిన చంద్రబాబు, ఈ రాష్ట్ర యువతను గాలికి వదిలేశాడు" అన్నారు..లినిరుద్యోగ యువతకు ఉపాధి ఏది? సంవత్సరం గడిచినా మీరు హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఎక్కడ చంద్రబాబు అంటూ ప్రశ్నించారు...ఎన్నికలు ముందు అమలుకాని హామీలు ఇవ్వటం.. ఎన్నికలు అయ్యాక గాలికి వదిలేయటం చంద్రబాబుకి పరిపాటి అని విమర్శించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం ఏలూరు లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో యువత ఉద్యమం కొనసాగుతుంది అని, యువత హక్కుల సాధన కోసం వైఎస్ఆర్ విభాగం పోరాటాన్ని మరింత ఉధృతం చేయనుంది అని జక్కంపూడి రాజా అన్నారు.

## గోపన్న పాలెంలో ఇంటర్నేషనల్ ఒలింపిక్స్ డే

**దెందులూరు జూన్ 23 నవభూమి** శ్రీ సీతారా మ ప్రభుత్వ వ్యాయామ కళాశాల, గోపన్నపాలెం యందు ఇంటర్నేషనల్ ఒలింపిక్ డే మరియు ప్రపంచ హ్యాండ్ బాల్ డే లను ఘనంగా శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతానియల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1894 వ సంవత్సరంలో ఇంటర్నేషనల్ ఒలింపిక్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ రోజున పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జూన్ 23 ని ఇంటర్నేషనల్ ఒలింపిక్ డే గా జరుపుకోవడం ప్రారంభించారు. డాక్టర్ ఎస్ నతానియల్ గారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య ఐక్యత స్నేహభావం మరియు ఇంటిగ్రిటీ పెంపొందించడానికి ఒలింపిక్స్ ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. అదేవిధంగా క్రీడల లో పాల్గొనడం వల్ల అందరికీ మంచి ఆరోగ్యం, నాయకత్వపు లక్షణాలు, మానసిక ప్రశాంతత లభిస్తాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ దిలీప్ కుమార్ సొంగ ,మరియు శ్రీ డి రత్నబాబు పాల్గొన్నారు.




## చేయి..చేయి కలిపారు

# బియ్యం మూటలు మెక్కారు

- పేదల బియ్యం..మాఫీయ వశం
- బియ్యం కథ కంచికి..ఇక మనం ఇంటికి
- మేసా డేవిడ్, రీజినల్ కో ఆర్డినేటర్

**ఆదోని,జూన్23(నవభూమి ప్రతినిధి):** కూటమి అధికరాంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ మార్గాలకు ద్వారాలు తెరుచుకున్నాయి. ఇసుక, చౌక బియ్యం,మాఫీయాకు అండదండలు పుష్కలంగా ఉండటంతో వారు మరింత రెచ్చిపోతున్నారు. చీకటి వ్యాపారాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే వారిపై దాడులకు దిగడం కాకుండా, ఎదురు కేసులు పెట్టి ఇరికిస్తున్నారు. అక్రమ బియ్యం వ్యాపారం తో కూటమి చోటామోటా నాయకులు రూ.లక్షలు సంపాదిస్తుంటే...వారికి వెన్నుదన్నుగా నిలిచే ముఖ్య నేతలు మాత్రం రూ.కోట్లు గడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నవభూమి ప్రతినిధి మేసా డేవిడ్ కలం నుంచి జాలువారుతున్న వార్త కథనమిది. ఆదోని డివిజన్‌లో రేషన్ మాఫీయా జూలు విదిలించింది. ఇందుకు నిదర్శనం ఇస్వీ రోడ్డులో సీజ్ చేసిన ఒక ప్రయివేటు గోదాము నుంచి 1500 క్వింటాళ్లు రాత్రికి రాత్రి మాయం కావడం. ఒక ప్రయివేటు గోదాంలో దాదాపు రెండు వేల క్వింటాళ్లు నిల్వ ఉంచారని రాష్ట్ర స్థాయి సివిల్ సప్లయిస్ డైరెక్టర్‌కు రహస్య సమాచారం అందడం, ఆయన వెంటనే హుటాహుటిన ఆదోనికి చేరుకుని గోదాంను స్థానిక రెవెన్యూ సిబ్బంది సమక్షంలోనే సీజ్ చేయడం జరిగింది. ఐతే అదే రోజు రాత్రి బియ్యం మాఫీయ సీజ్ చేసిన గోదాంలోకి చొరబడి 1500 క్వింటాళ్ల చౌక బియ్యం మూటలను మోసేసింది. అటు తరువాత ఇక విఠలాచార్య సినిమా కథలను అల్లడం మొదలుపెట్టారు అధికారులు. గోదాంకు వేసిన తాళాలు వేసినట్టే ఉన్నాయి. కాని గోదాంలో ఉన్న బియ్యం మూటలు మాయమయ్యాయి అంటూ కంచికి చేరని కథలు మొదలుపెట్టారు. కట్టు కథలతో కాస్త అలజడి. నోరు మెదపని కూటమి. మీడియాలో పుంఖాను పుంఖాలుగా బియ్యం వార్తలు కంపు కొడుతున్నా కదలిక లేని యంత్రాంగాలు. అక్రమ దందాలు యథేచ్ఛగా కొనసాగిస్తున్న , మాఫీయా ఎవరో రెవెన్యూ యంత్రాంగానికి తెలిసినా అధికారులు లోలోన మదనపడుతూ బయటకు చెప్పుకునేందుకు భయపడుతున్నారు. చౌక బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన గోదాంను సీజ్ చేసినా బియ్యం మాఫీయకు ముచ్చమటలు ఏమయినా పట్టాయా అంటే వారికి కాదు అధికారులకు పట్టాయి. పోలీసు అధికారులు సయితం రేషన్ మాఫీయా జోలికి వెళ్లకుండా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారా? అనే సందేహం కలుగుతోంది. చూసీ చూడనట్టు వ్యవహరించమని కూటమి నాయకుల వత్తిళ్లు పోలీసుల మీద ఏమయినా ఉన్నాయా? బియ్యం మాయమయిన సంఘటనలో అటు రెవెన్యూ అధికారులు నింపాదిగా రెండు రోజులకు పోలీసులకు ఫిర్యాదు చేయడం.. పోలీసుల విచారణ కూడా నత్తనడకన సాగుతోంది. ఈ నేపథ్యంలో మాయమయిన బియ్యం మూటలు ఇప్పటికే పక్క రాష్ట్రాలకు మాఫీయ తరలించే ఉంటుంది. అసలు ఇస్వీ %-% శిరుగుప్ప క్రాస్ రోడ్డులో ఉన్న ఆ ప్రయివేటు గోదాం ఎవరిది? ఎవరి పేరు మీద ఉంది? ఆ గోదాం యజమానిని అడిగితే తెలియదా? ఎవరికి



బాడుగకు ఇచ్చాడో? పోనీ గోదాం యజమాని కూడా మాఫియాలో సభ్యుడా? అనే అనుమానాన్ని కూడా పలువురు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి అధికారి సమర్థవంతంగా పని చేస్తూ అక్రమ బియ్యం రవాణాను నియంత్రించడంలో భాగంగా గోదాంలలో ఉంచిన అక్రమ నిల్వలను సీజ్ చేయడంలో కృషి చేస్తుంటే మరోవైపు మాఫీయ జోక్యంతో చర్యలు తీసుకోవడానికి స్థానిక అధికారులు జంకుతున్నారు. ఇక్కడ గమనించాల్సింది కూటమి నాయకుల అండదండలు లేనిదే మాఫీయ రెచ్చిపో గలదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాకినాడ పోర్టులో కూటమి ప్రభుత్వం బియ్యం దొంగల భరతం పట్టలేదా? అన్ని అధికారులతో కూడిన ఒక సిట్‌ను ఏర్పాటు చేసిపశ్చిమాఫ్రికాకు బియ్యం తీసుకెళ్లే స్టెల్లా నౌకలోని సరుకును తనిఖీ చేయలేదా? కమిటీ నివేదిక ఆధారంగా నౌకతో పాటు సరుకును సీజ్ చేయలేదా? మరి ఇక్కడ ఆదోనిలో కూడా సీజ్ చేసిన గోదాం నుంచి 1500 క్వింటాళ్ల బియ్యం మాయమయిన ఉదంతం వెలుగు చూసినా కూటమి నాయకులు ఎందుకు సీరియస్‌గా స్పందించడం లేదు? కాకినాడ పోర్టులో పట్టుబడ్డ బియ్యం జగన్ అనుచరులది కావడంతో కూటమి నాయకులు, మంత్రి పవన్‌కళ్యాణ్ స్పీడుగా స్పందించారా? మరి ఇక్కడ నత్త నడకన విచారణ సా...గుతుందంటే మాయమయిన ఆ బియ్యం కూటమి నాయకుల అనుచరులదా? ఏమో కూటమి నాయకులకే తెలియాలి! అధికారంలోకి వచ్చేంతవరకు అందరూ ప్రగల్భాలు పలికేవారే.. అధికారం చేపట్టాకా ప్రగల్భాలన్నింటిని చుట్టి పక్కన పెట్టడమే. ఈ బియ్యం కుంభకోణం కథ ఇక కంచికే అనుకుంటున్న సమయంలో "నేనున్నాంటూ.." వకీల్‌సాబ్ అయినటువంటి బి.పురుషోత్తమ రెడ్డి దుబాయి నుంచి బయలుదేరారు. హైకోర్టులో పిల్ వేసి బియ్యం దందా ఏంటో తేలుస్తానన్నారు. మరి బియ్యం కథ ఉన్నత న్యాయస్థానానికి చేరుకుంటుందా..లేక కంచికి చేరుకుంటుందా? అన్నది వేచి చూడాలి. కాగా బియ్యం కథ హైకోర్టుకు చేరుకుంటుందో లేక కంచికి చేరుకుంటుందో గాని మొత్తానికి బియ్యం మూటలు పక్క రాష్ట్రాలకు చేరిపోయివుంటాయి అనడంలో ఎవరికీ ఏ అనుమానం అక్కర్లేదు. కారణం బియ్యం మాఫీయదే రాజ్యం కాబట్టి!!

## పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులను

# సిరునవ్వుతో పలకరించాలి

- పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులు చెప్పే సమస్యలను అధికారులు ఓపికతో వినాలి:డిఆర్ఓ.మలోల
- పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులను మర్యాదగా ఆహ్వానించాలి

**అనంతపురం, జూన్ 23 నవభూమి** పి జి ఆర్ ఎస్ కు సమస్యల తో వచ్చే అర్జీదారులను అధికారులు సిరునవ్వుతో ఆహ్వానించాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల పేర్కొన్నారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్ప సమస్యల వింటూ అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.అనంతరం డి ఆర్ ఓ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా లో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో పాటుగా డివిజన్,మండల స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో జిల్లాలోని వివిధ మండలాల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చే అర్జీదారుల నుండి అధికారులు అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో సమస్యలను అందజేయడానికి వచ్చే అర్జీదారులను అధికారులు చిరునవ్వుతో ఆహ్వానించాలన్నారు.అర్జీదారులు వారి సమస్యలకు సంబంధించి అధికారుల వద్ద పరిష్కారం అవుతుందని నమ్మకంతో అధికారులు వద్దకు రావడం జరుగుతుందని తెలిపారు.అర్జీదారులను అధికారులు రిసీవ్ చేసుకొనే సమయంలోనే అర్జీదారులు వారి సమస్య పరిష్కారం అవుతుందని కొంత సంతృప్తి చెందేలా అధికారులు వ్యవహరించాలన్నారు.ముందుగా అర్జీదారుని కూర్చో భేటి ఏమిటి మీ సమస్యని వారిని మర్యాద పూర్వకంగా అడిగి తెలుసుకోవాలన్నారు. అప్పుడు అర్జీదారులు చెప్పే సమస్యలను అధికారులు ఓపికతో వినాలని,ఆతర్వాత అర్జీదారుల సమస్య పరిష్కరం అవుతుందా కాదని అధికారులకు తెలుస్తుందన్నారు. పరిష్కరచేయగలిగినది అయితే పరిష్కరం



చేయాలని, పరిష్కరం కాకుంటే ఎందు వల్ల పరిష్కరం కాలేదని విషయాన్ని అర్జీదారుని అర్థమైయే విదంగా తెలియజేయాలన్నారు. అర్జీదారుని సమస్య మీ శాఖకు సంబంధం లేకుంటే ఏ శాఖకు సంబంధించి ఉంటే ఆ శాఖ అధికారితో మాట్లాడి అర్జీదారుని ఆ శాఖ అధికారి వద్దకు పంపించాలన్నారు. సమస్య పరిష్కరం చేయుటకు కొంత గడువు (కొంత సమయం) ఉంటుందని ఆ సమయంలోగా సమస్య పరిష్కరం లేదా పరిష్కరం జరగగా పోతే ఎందువల్ల పరిష్కరం కాలేదన్న ఆ సమాచారాన్ని అర్జీదారునికి వాట్సాప్ ద్వారాను, నేరుగాను లేదా పోస్టు ద్వారా సమాచారాన్ని అర్జీదారని పంపించాలన్నారు.అప్పుడే అర్జిదారులకు ప్రభుత్వ అధికారుల పై నమ్మకం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ,డిప్యూటీ కలెక్టర్ ఆనంద్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ఈ.బి.దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ కార్యాలయంలో

# ఉపాధ్యాయులతో సమావేశం

- ప్రభుత్వ పాఠశాల నిర్వహణ విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఎంఈఓ సమీక్ష సమావేశం

**దెందులూరు జూన్ 23 నవభూమి** దెందులూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నత పాఠశాలలో పాఠశాల నిర్వహణ విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దెందులూరు మండలం విద్యాశాఖ అధికారి అంకెళ్ల వెంకట నాగ వరప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం మండల విద్యాశాఖ కార్యాలయం లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశం లో ముఖ్యంగా ఉపాధ్యాయుల ?? % హాజరు,విద్యార్థుల 100% హాజరు, 1 వ తరగతి విద్యార్థుల ఎన్రోల్మెంట్(నమోదు) పెంపుదల, సిలబస్ సకాలం లో పూర్తి చేయటం,1నుండి5 తరగతుల విద్యార్థుల కు సంసిద్ధత కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించి విద్యార్థులు అందరికీ తెలుగు,ఆంగ్ల, గణిత సబ్జెక్టు ల లో కనీస సామర్థ్యాలు కలిగిఉండేలా కృషి చేయాలని ఆదేశించటం జరిగినదని దెందులూరు మండల విద్యాశాఖ అధికారులు..ఆకెళ్ల వెంకట నాగ వర ప్రసాద్, అన్నమ్మ, ఉపాధ్యాయులు వడ్లపట్ల విజయ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## కోసిగి ఇంచార్జ్ ఎంపిడిఓగా ఈశ్వరయ్య స్వామి



**కోసిగి జూన్23 (నవభూమి)** కోసిగి ఇంచార్జ్ ఎంపిడిఓ గా ఈశ్వరయ్య స్వామి సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు.సి.బెలగల్లు మండలం డిప్యూటీ ఎంపిడిఓ గా పనిచేస్తూ ఆలూరు కు డిప్యూటీ ఎంపిడిఓ గా బదిలీ కావడం జరిగింది.ఆలూరు రెగ్యులర్ కాగా, మంత్రాలయం, కోసిగి మండలాలకు ఇంచార్జ్ ఎంపిడిఓ గా ఉన్నతాధికారులు నియమించి నట్లు తెలిసింది.కోసిగిలో ఇప్పటివరకు ఇంచార్జ్ ఎంపిడిఓ విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు డోన్ నియోజకవర్గం ప్యాపిలి కి బదిలీ పై వెళ్లడం జరిగింది.

## జిల్లాలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల భర్తీ

### డియంహెచ్ఓఈబీ దేవి

**అనంతపురం. జూన్ 23 నవభూమి** అనంతపురము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నందు కమ్యూనిటీ ప్రాసెస్,నేషనల్ హెల్త్ మిషన్, ఎన్ హెచ్ ఎం పథకంలో భాగంగా అనంతపురము జిల్లాలో రూరల్ మరియు అర్బన్ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న 58 మంది ఆశా కార్యకర్తల స్థానాలను నియామకం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతున్నది అర్హులైన వారు తేది. 25.06.2025 నుండి 30.06.2025 వరకు సాయంత్రం 5 గం లోపు (29.06.2025 ఆదివారం శెలవు) ఖాళీగా ఉన్న మహిళా ఆశా కార్యకర్తల కోసం పోస్టుల కేటాయింపు ప్రక్రియ కు సంబంధింత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేదా సచివాలయములలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణీ డా ఈ బీ దేవి తెలియజేయడం జరిగింది.ఆశ కార్యకర్తల ఖాళీల వివరాలు , నియమ నిబంధనలను ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ %ట్ట్రజూం ://ఘఱఖ్ఞ్ఞుజూబతీఖఎబ.ఖజూ.ఞ్రశీజ.ఱఅ% ను సందర్శించి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు .

## వైద్య ఆరోగ్యశాఖలో బదిలీలు



**దెందులూరు జూన్ 23 నవభూమి** వైద్య ఆరోగ్యశాఖలో బదిలీలు ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేటట్టు తగు ఉత్తర్వులు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారికి అమలపరిచిన రాష్ట్ర జోనల్ జిల్లా స్థాయి అధికారులకు మరియు సిబ్బందికి ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షులు (%ూ్రా+జూా )చీూం% రామకృష్ణారావు మరియు జిల్లా కార్యదర్శి బంగారయ్య ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా, అవినీతికి ఆస్కారం లేకుండా అన్ని స్థాయి ఉద్యోగులను పద్ధతిలో కౌన్సిలింగ్ నిర్వహించినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారని, సమయము చాలా ఆదా అయ్యిందని, పనిచేసే చోట నుండే జూమ్ కౌన్సిలింగ్ సదుపాయం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు, జూమ్ కౌన్సిలింగ్ విధానం వలన రవాణా ఖర్చులు, సుదూర ప్రయాణాలు లేకుండా పని చేసే ఇనిస్టిట్యూట్ నుండి కౌన్సిలింగ్ నిర్వహించినందుకు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు చాలా సంతోషంగా ఉన్నారని ఏలూరు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జే. గోవిందరావు ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్, రాష్ట్ర, జోనల్, జిల్లాస్థాయి అధికారులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు

## చర్మకార కార్మికులకు గొడుగులు పంపిణీ చేసిన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు

### జిజ్జువరపురవిప్రకాష్

**దెందులూరు జూన్ 23 నవభూమి** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో బి.వి.ఆర్ కళావేదిక నందు దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడివెంకటరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా కార్యకర్తల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్మకారుల మరియు డప్పు కళాకారుల కార్మికులు యొక్క సంక్షేమాన్ని ఆర్థికఅభివృద్ధిని చూడాలని అందుకు వారి జీవన ఉపాధికి సంబంధించి పనిముట్లను పంపిణీ చేయాలని అదేవిధంగా వారి ఆర్థిక అభివృద్ధికి (లెదర్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్) లీడ్ క్యాప్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లో వీరి ఆర్థిక అభివృద్ధికి సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని మరియు లీడ్ క్యాప్ చైర్మన్ శ్రీ పిల్లి మాణిక్యాలరావు గారి కి విజ్ఞప్తి చేశారు సందర్భంగా రవి ప్రకాష్ చర్మకార వృత్తి చేసుకునే కార్మికులకు గొడుగులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు దిరుసు పాముల పుష్ప పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు మరియు తాడేపల్లిగూడెం నియోజకవర్గం అధ్యక్షులు దూలపల్లి సత్తయ్య తాడేపల్లిగూడెం మండల ఇంచార్జ్ కిలాడి రవి కడియద్ద గ్రామ అధ్యక్షులు గద్దం సుందర్రావు పెద్ద తాడేపల్లి గ్రామ అధ్యక్షులు కోన పాముల సుబ్బారావు రామన్నగూడెం గ్రామ అధ్యక్షులు మర్లపూడి శ్రీనివాసరావు మొదలగువారు కార్యకర్తలు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
మంగళవారం
24 । జూన్, 2025




## నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

**అనంతపురం జూన్ 23 నవభూమి** రాష్ట్ర యువత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరు కార్యాలయం ఎదురుగా ఉన్న ఫాదర్ ఫెర్రర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన "యువత పోరు" సభలో వై.యస్.ఆర్.సి.పి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అనంతపురము పార్లమెంట్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా దివంగత నేత వై.యస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పుష్ప నివాళులు అర్పించారు., అనంతరం చైర్ పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జాబు, నిరుద్యోగ భృతి ఆశ చూపించి, ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హామీలను గాలికి వదిలేసి, యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని, కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, వసతి దీవెన, విద్య దీవెన, ఫీజు రీయింబర్స్మెంట్ అన్ని హామీలను అమలు చేసి, యువతకు అండగా నిలవాలని, లేకుంటే రాష్ట్రంలోని యువత తరపున, యువతల హక్కుల కోసం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్దంగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మాజీ శాసన సభ సభ్యులు కేతిరెడ్డి పెద్దా రెడ్డి , నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, జడ్.పి.టి.సి.లు, ఎం.పి.పిలు, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు సాకే చంద్ర శేఖర్ , ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## రాయితీతో సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి



**కోసిగి.జూన్23 (నవభూమి)** రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుని విద్యుత్ బిల్లును తగ్గించుకోవాలని కోసిగి మండలం విద్యుత్ శాఖ ఏఈ వీరేష్ అన్నారు. సోమవారం స్థానిక తేరుబజార్ ఆవరణలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సోలార్ రూఫ్ టాప్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని ..ఇంటి పై కప్పు పై కనీసం 10 చదరపు అడుగులు 100 చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే రాయితీపై వస్తుందన్నారు. అదేవిధంగా ఒక కిలో వాట్ కు 120 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ పథకానికి ప్రభుత్వ రాయితీ 30వేలు ఇస్తుందన్నారు. ఏడాదికి ఎనిమిది వేల రూపాయలు ఆదా అవుతుందన్నారు. వినియోగదారునికి వస్తున్న ప్రస్తుత బిల్లు వెయ్యి రూపాయలు అయితే సోలార్ ఏర్పాటు తర్వాత 338 రూపాయలు వస్తుందన్నారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే ప్రభుత్వానికి అమ్ముకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ చిదానంద , లైన్మెన్ గౌడ్ , జిలాని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్లబండలో టిబి ముక్త్ భారత్



**కోసిగి.జూన్23 (నవభూమి)** కోసిగి మండల పరిధి లోని ఆర్లబండ గ్రామం నందు సోమవారం నాడు టీబీ ముక్త్ భారత్ అభియాన్, జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం ఆర్లబండ సర్పంచ్ మజ్జిగ మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగినది . ఈ కార్యక్రమానికి వైద్యాధికారిణి సి .రజిత ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు, క్షయ నివారణ ఆరోగ్య పర్యవేక్షకులు స్వరూప్ ,భాస్కర్ గ, ఎమ్.ఎ ల్. హెచ్. పి. పూర్ణిమ, ఏఎన్ఎం శంకరమ్మ, ఆశలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. క్షయ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ , డాక్టర్ సి. రజిత గ్రామ ప్రజలకు పలు సూచనలు తెలియజేసినారు . క్షయ వ్యాధి డాట్స్ పద్ధతిలో మందులు తీసుకున్నట్లయితే పూర్తిగా నయమవుతుంది. ఈ కార్యక్రమం క్షయ నివారణ ఆరోగ్య పర్యవేక్షకులు సంపత్ , భాస్కర్ సమక్షంలో జరిగినది.

## మండల పరిషత్‌లో పాత బోరు సామాగ్రి వేలం



**మాడుగుల జూన్ 24 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఈ నెల 30 వ తేదీన మండల పరిషత్ అధీనంలో ఆర్డబ్ల్యూఎస్ గోధాం లో పాత బోరు సామాగ్రిని బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె.అప్పారావు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పైపులు కేజీ 45 రూపాయలు , ఇతర సామాగ్రి కేజీ 700 రూపాయలు , స్క్రాప్ కేజీ 35 రూపాయలు చొప్పున అమ్మాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.వేలం పాట లో పాల్గొనే వారు 5000 రూపాయలు ధరావత్తు ముందుగా చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## రేపు అన్ని గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం



**మాడుగుల జూన్ 24 నవభూమి** మండలం లోని అన్ని గ్రామాల్లో రేపు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడనుందని ఈఈ అప్పారావు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్వహణతో పాటు లైన్ల మరమ్మత్తులు జరుపుతున్నందున విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు.రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు నిలిపివేస్తామని ఆయన చెప్పారు. కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లా యువకుడు దగ్గుపాటి చరణ్‌కు అరుదైన అవార్డు

**అనంత పురం జూన్ 23 నవభూమి** ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు మండలం బండమీద పల్లి గ్రామానికి చెందిన దగ్గుపాటి చరణ్ (సిఏ) సిఎంఐ లో ఆల్ ఇండియాలో 41వర్యాంక్ ను సాధించాడు. అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యుడు, టిడిపి నాయకుడు దగ్గుపాటి రాజ, దగ్గుపాటి దీప్తిల తనయుడు దగ్గుపాటి చరణ్ ఈ అవార్డును నేడు డిల్లీలో జరిగిన సిఏ సిఎంఐ సమ్మిట్ లో అందుకున్నారు. బండమీద పల్లి గ్రామానికి చెందిన చరణ్ ఈ అవార్డును అందుకోవడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గ్రామ ప్రజలు అభినందించారు. తనను ప్రోత్సహించిన కుటుంబసభ్యులు, అభినందించిన గ్రామ ప్రజలకు దగ్గుపాటి చరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# అనంతలో యువత పోరు

- కలెక్టరేట్ ఎదుట ధర్నా.. డీఆర్వోకు వినతిపత్రం
- చంద్రబాబు మోసాలపై యువకుల గర్జన
- కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన నిరుద్యోగులు,యువత
- హామీల అమలు కోసం ఉద్యమిస్తామని ప్రకటన
- సంఘీభావం తెలిపిన వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు



**అనంతపురం, జూన్ 23 నవభూమి బ్యూరో** చంద్రబాబు మోసాలపై అనంత యువత గర్జించింది. ఎన్డీయే కూటమిని నిరుద్యోగులు నిలదీశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం ఏకమై ఉద్యమిస్తామని ప్రకటించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఏమైంది? నిరుద్యోగ భృతి ఏదీ? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట 'యువత పోరు' నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాబు వచ్చాడు.. ఉద్యోగం పోయింది'.., కల్లబొల్లి మాటలొద్దు..మాకు ఉద్యోగాలు కావాలి.., లోకేష్‌కు ఉద్యోగం వచ్చే..మా ఉద్యోగం పోయె.., 'రూ.3 వేల నిరుద్యోగ భృతి ఏదీ?'.. అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. యువత పోరుకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, సీనియర్ నాయకుడు రమేష్‌రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్ సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఏడాది గడిచినా ఒక్క నిరుద్యోగికి కూడా రూ.3 వేల నిరుద్యోగ భృతి అందలేదన్నారు. ఒక్క ఏడాదిలో నిరుద్యోగ భృతి బకాయి రూ.7200 కోట్లు అని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు యువత సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకోవాలని గతంలో నారా లోకేష్ చెప్పారని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబు కాలర్ పట్టుకోవాలా? పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలా? లోకేష్ కాలర్ పట్టుకోవాలా? అని ప్రశ్నించారు. యువత పోరు నుంచి దృష్టి మరల్చేందుకే సింగయ్య మరణానికి సంబంధించి ఫేక్ వీడియోలను తెరపైకి తెచ్చారని విమర్శించారు. ఇటీవల మహానాడులో దివంగత ఎన్టీఆర్ ఏఐ వీడియోతో ఆయన చెప్పని విషయాలను కూడా చెప్పించారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ వాహనం కింద పడి సింగయ్య చనిపోయారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం మెడలు వంచుతామని స్పష్టం చేశారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను చంద్రబాబు మోసం చేశారని కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. రెడ్ బుక్‌పై ఉన్న శ్రద్ధ హామీల అమలులో లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.కాలర్ కాదు.. జుట్టు పట్టుకుంటాం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు తన కాలర్ పట్టుకోవాలని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చెప్పారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఏడాది కాలంలో హామీలు అమలు చేయలేదని, కాలర్ కాదు.. జుట్టు పట్టుకునేందుకు అంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగం ఇవ్వకపోతే నెలకు రూ.3 నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారన్నారు. కానీ ఏడాది గడిచినా ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. వైఎస్ జగన్ హయాంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఏకంగా 1.25 లక్షలకు పైగా శాశ్వత ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేయడం కోసం 2.50 లక్షల మంది వాలంటీర్లను సేవా దృక్పథంతో నియమించి నెలకు రూ.5 వేలు గౌరవ వేతనం అందజేశామన్నారు. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే వాలంటీర్లను రోడ్డున పడేశారన్నారు. జగన్ హయాంలో ఏపీ బేవరేజెస్‌లో సేల్స్‌మన్, సూపర్‌వైజర్ పోస్టులు కల్పిస్తే ఈ ప్రభుత్వం వారిని తొలగించిందన్నారు. అదేవిధంగా ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి వేలాది కుటుంబాలను రోడ్డున పడేశారన్నారు. వైసీపీ హయాంలో అమ్మ ఒడి పథకం కింద ప్రతి తల్లికి రూ.13 వేలు అందించి.. రూ.2 వేలను స్కూళ్ల అభివృద్ధికి కేటాయించి పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. గత ఎన్నికల సమయంలో ఈ పథకంపై కూడా విమర్శలు చేశారని, రూ.2 వేలు జగన్




జేబులోకి వెళ్తోంది అంటూ విమర్శించారన్నారు. తాము అధికారంలోకి వస్తే కోతలు, నిబంధనలు లేకుండా తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పుడు రూ.13 వేలే ఇస్తున్నారని, మిగిలిన రూ.2 వేలు మీ నాయన జేబులోకి వెళ్తోందా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయాలని ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. కొందరు పోలీసులు తెలుగుదేశం పార్టీ నేతలు చెప్పినట్లు వింటూ చట్టాన్ని చుట్టంగా మారుస్తున్నారని అన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ప్రైవేట్ కేసులకూ వెనుకాడమని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన వైఎస్‌ఆర్‌సీపీ యువజన విభాగం పోరాటం చేస్తుందని తెలిపారు.హామీల అమలుకు వైసీపీ పోరాటం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేసే వరకు వైసీపీ పోరాటం చేస్తుందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. "కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా హామీలు నెరవేర్చలేదు. యువతకు ఉద్యోగాల కల్పన లేదు. నిరుద్యోగ భృతి లేదు. ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలలో మోసం చేస్తోంది. గతంలో జగన్ పాలనలో క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాలు అందించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేలాది మంది ఉద్యోగాలు తొలగించారు. కూటమి పాలనలో లోకేష్, పవన్ కళ్యాణ్‌కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు" అని మండిపడ్డారు.యువగళం



హామీలు అమలు చేయాలి యువగళం సందర్భంగా యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు భృతి ఇస్తామని కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో లోకేష్, పవన్‌కళ్యాణ్‌లకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.యువతను నట్టేట ముంచారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతను నట్టేట ముంచారని వైసీపీ యువజన విభాగం గుంతకల్లు, రాయదుర్గం నియోజకవర్గాల అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్, రవీంద్రారెడ్డి అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వస్తే వర్క్ ఫ్రం హోం అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టారని, ఏడాది గడిచినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. యువతను వైసీపీ యువజన విభాగం అండగా ఉంటుందని తెలిపారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో మలోలను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, గోచర్ల ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లోకనాథ్‌రెడ్డి, సురేష్, సభ్యులు కుళ్లాయప్ప, సోహెల్, సాయికృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు తలారి చరణ్, యువజన విభాగం నాయకులు మణికంఠ రాయల్, బాబు, మైను, బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, గౌస్‌బేగ్, అధికార ప్రతినిధి చింతకుంట మధు, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సైఫుల్లా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, కార్పొరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, సంపంగి రామాంజినేయులు, చంద్రలేఖ, రాజేశ్వరి, కమల్‌భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పర్చూరు నియోజకవర్గంలో మంత్రి లోకేష్ పర్యటనకు ఘనస్వాగతం

- పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు, నాయకులు, రైతులు
- గజమాలతో సంఘీభావం తెలిపిన నల్లబర్లి రైతులు
- ప్రారంభించిన మంత్రి లోకేష్, ఎమ్మెల్యే ఏలూరి, అనగాని, గొట్టిపాటి, హితేష్





**బాపట్ల, జూన్ 23 (నవభూమి)** పర్చూరు నియోజకవర్గంలో సోమవారం పర్యటించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఉదయం 7 గంటల నుంచే కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకొని, లోకేష్ రాకను ఆనందోత్సాహాలతో స్వాగతించేందుకు సిద్ధమయ్యారు.మంత్రి లోకేష్ విచ్చేసిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిలు లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నేతల మధ్య ఆత్మీయ ఆలింగనాలు చోటుచేసుకున్నాయిరైతుల సంఘీభావం, భారీ గజమాలు నల్లబర్లీ పొగాకు రైతులు పెద్ద ఎత్తున హాజరై మంత్రి లోకేష్‌కు సంఘీభావం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి, లోకేష్‌ల చిత్రాలతో గజమాలు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు.గంగవరంలో పూల వర్షం అనంతరం లోకేష్ భారీ కాన్వాయ్‌తో కొలలపూడి, ముప్పవరం, పంగులూరు మీదుగా గంగవరంకు చేరుకున్నారు. అక్కడ టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున రోడ్డుకు బహిర్గతమై పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం గంగవరంలోని టిడిపి కార్యాలయంలో జనంతో మమేకమయ్యారు.ఇంకొల్లులో సైనిక్ స్కూల్ ప్రారంభం బాపట్ల జిల్లా ఇంకొల్లు వద్ద డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను మంత్రి లోకేష్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, మంత్రులు అనగాని, గొట్టిపాటి,







ఎమ్మెల్యేలు మద్దులూరి మాలకొండయ్య, వేగేశన నరేంద్ర వర్మ, హితేష్ చెంచురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారమైన తదుపరి లిఖితపూర్వకంగా తెలుగులోనే బదులు ఇవ్వాలి

### జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్

**బాపట్ల - నవభూమి :** పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారమైన తదుపరి లిఖితపూర్వకంగా తెలుగులోనే బదులు ఇవ్వాలని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ చెప్పారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. మా సమస్యల పరిష్కరించాలంటూ అభ్యర్థించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు. గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెండిరగ్ లో లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిష్కరించిన తదుపరి వారికిచ్చే ధ్రువీకరణ పత్రం తెలుగులోనే ఉండాలన్నారు. 70 శాతం అర్జీలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
మంగళవారం
24 ; జూన్, 2025

## ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి



**మార్టూరు,నవభూమి:-**పర్చూరు నియోజకవర్గంలో ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని, ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అంది స్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశి వరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయిల్‌ఫామ్ కంపెనీ అజంతా సోయలిమిటెడ్ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఏలూరి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆయిల్‌ఫామ్ సాగు పట్ల రైతులు ఆసక్తికనబరుస్తున్నారన్నారు. సంబంధిత ఉత్పత్తులకు డిమాండు ఉందన్నారు. ఆ పంటసాగు చేసే రైతులకు భవిష్యత్తులో ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. రైతులు లాభదాయక పంటల వైపు దృష్టి సారించాలన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు,సాంకేతికసహాయం, మార్కెటింగ్ స దుపాయాలు తదితర విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. వ్యవసాయరంగానికి ప్రోత్సా హం కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తే గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా మార్టూరు మండలంలో రైతులు పామాయిల్ సాగు చేపట్టే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించిందన్నారు. పంట సాగుచేసే రైతులకు హెక్టారుకు రూ.20 వేల విలువైన 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. అంతేగాకుండా రైతులకు ఏడాదికి మొక్కల మెయిన్ టెయిన్స్ నిమిత్తం రూ.5250 రులను పెట్టుబడిగా ఇస్తుందన్నారు.

## మంత్రి లోకేశ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ఐటీ,మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్‌ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లా పరిధిలోని ఇంకొల్లు మండల పర్యటనలో మంత్రి నారా లోకేశ్ సోమవారం బాపట్ల జిల్లాకు విచ్చేశారు.జిల్లా ఎస్పీ ముందస్తు ప్రణాళికతో ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.నిఘా కోసం,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా,సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు జారి చేశారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ తగిన పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసి మంత్రి జిల్లా పర్యటన ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకున్నారు.సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్



**మాడుగుల జూన్ 24 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బీజేపీ కార్యాలయం లో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పార్టీ సిద్ధాంత కర్త శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా బీజేపీ ఇన్చార్జి పుట్టా గంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ విముక్తి కోసం జరిగిన పోరాటం లో బలిదానం చేశారంటూ ఆయన అన్నారు.ఆయన దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజేపురం మోద కొండమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాటు



**మాడుగుల జూన్ 24 నవభూమి** మాడుగుల : మండలం లోని కేజే పురం గ్రామ మోద కొండమ్మ అమ్మవారి పండుగ కు ఉత్సవ కమిటీ నీ సోమవారం ఏర్పాటు చేశారు.కమిటీ గౌరవ అధ్యక్షుడు గా సర్పంచ్ జామి రమణ బాబు , కమిటీ చైర్మన్ గా రాపేటి జోగి నాయుడు , ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ గా బొద్దేటి సురేష్ ఎంపికయ్యారు.అలాగే రాపేటి రాజశేఖర్ నాయుడు కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.పార్టీ లకు అతీతంగా మోద కొండమ్మ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

## చదువుకోమంటే తనువు చాలించింది

**ఎర్రగొండపాలెం నవభూమి:-**చదువుకోమని తల్లి గట్టిగా మందలించడంతో మనస్తాపానికి గురైన కుమార్తె ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని గోళ్ళవిడిపి గ్రామంలోని ఎస్సీ పాలెంలో శు క్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వెంకటమ్మకు కొలుకుల గ్రామానికి చెందిన బరిగెల సాలవయ్యతో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. 10 ఏళ్ల కిందట భార్యాభర్తలు పలు కారణాల రీత్యా దూరంగా ఉంటున్నారు. అయితే స్వగ్రామం అయిన గోళ్ళవిడిపిలో కూతురు బరిగెల శైలమ్మ(16)తో తల్లి ఉంటూ జీవనం సాగిస్తుంది. శైలమ్మ 8 వతరగతి వరకు ఎర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించింది. తల్లి కష్టాన్ని, ఆర్థిక ఇబ్బందులను చూసి శైలమ్మ మధ్యలోనే చదువు మానుకొని తల్లితో కూలి పనులకు వెళుతోంది. అయితే గత కొన్ని రోజులుగా తల్లి వెంకటమ్మ కుమార్తె శైలమ్మను చదువుకోవాలని ఒత్తిడి చేస్తోంది. అలాగే శుక్రవారం కూడా చదువుకోవాలని గట్టిగా మందలించి పనుల నిమిత్తం తల్లి ఎర్రగొండపాలెం వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురైన కుమార్తె ఇంట్లో ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. మృతురాలి సోదరుడు యోలిషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సీహెచ్ ప్రభాకరరావు, ఎస్సై పి. చౌడయ్యలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్జీదారుల సమస్యలుపై
# క్రియాత్మకంగా పరిష్కారం చూపాలి




**అమలాపురం. జూన్ 23.(నవభూమి ప్రతినిధి)** ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమానికి విచ్చేసే అర్జీదా రుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ క్రియాత్మకంగా పరిష్కరించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి అధికారు లకు సూచించారు. సోమ వారం స్థానిక కలెక్టర్ కార్యక్రమంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్య క్రమంలో సుమారు 242 అర్జీలు వివిధ సమస్యల పై అర్జీదారుల నుండి డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వర రావు, సర్వే ఏడి. కె ప్రభాకర్ డిఎండిఓ రాజేశ్వరరా వులుస్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్ని శాఖల అధికారులకు సూచించా రు. పీజీఆర్ఎస్ లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులో గా పరిష్కారం చూపాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి లో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదా రుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి పరిష్కారం ఉండాలన్నారు. గడువు లోగా పరిష్కరించాల్సిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు స్వీకరించిన అర్జీ మరల ఓపెన్ కాకుండా సకా లంలో పూర్తిగా విచారించి నిబంధనలకు లోబడి తగు పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో నాణ్యత తో చూపి రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్య లు తీసుకోవాలని ఆదేశిం చారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహి స్తూ ప్రతివారం ముఖ్య మంత్రివర్యులు పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కార సరళపై సమీక్షించడం జరుగుతుందని కావున అధికారులు పి జి ఆర్ ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో సమస్యలకు తగు పరిష్కార మార్గాలు పూర్తిగా చూపాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి బో సుబాబు, ఎల్ డి ఎం కేశవ వర్మ .సాంఘిక సంక్షేమ శాఖ జేడి పి జ్యోతిలక్ష్మి దేవి . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర. వివిధ శాఖలకు చెందిన అధి కారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో లేని పశువైద్య సిబ్బంది








**మామిడికుదురు .జూన్22.(. నవభూమి ప్రతినిధి).** మామిడి కుదురు మండల కేంద్రమైన మామిడికుదురు ప్రభుత్వ పశు వైద్య ఆసుపత్రిలో వైద్యాధికారి కానీ సిబ్బంది గానీ ఏ టైములో ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఆసుపత్రికి రైతులు పశువుల్ని కుక్కల్ని వైద్య నిమిత్తము ఆసుపత్రికి ఎన్నిసార్లు వెళ్లిన వైద్యులు మాత్రం అందుబాటులో ఉండరు మండల కేంద్రమైన మామిడికుదురు పశు వైద్య ఆసుపత్రి . పలు గ్రామాలకు అనుసంధానమైన ఉన్న ఈ ఆసుపత్రి రైతులు అందరకు మెయిన్ కేంద్రం ఇక్కడ పాడి పోషణ మీద ఆధారపడ్డ రైతులు ఎక్కువగా పలు సమస్యలపై వచ్చి ఇక్కడ మందులు ఉండవు బయట క్లినిక్కుల దగ్గర తెచ్చుకోమంటున్నారు పశు వులకు కుక్కలకు పలు వ్యాధులపై వెళితే సిటీ రాసి బయట క్లినిక్లు దగ్గర తెచ్చుకోండి అని పంపిస్తున్నారు ఇక్కడ ఎవరూ అందుబాటులో ఉండరు అత్యవసరమైన పరిస్థితుల్లో పశు వైద్యున్ని ఫోన్లో సంప్రదించిన మందులు సీటు రాసి మందులు ప్రైవేటు క్లి నిక్కులు దగ్గరకు తాటిపాక వెళ్ళమని బయట మందులు దుకాణంలోకి వెళ్లి తెచ్చు కోమంటున్నారు ఎప్పుడు చూసినా ఇదే పరిస్థితి బయట కొనుక్కోవాలంటే పేద రైతులు అయినా మేము చాలా ఇబ్బందులు పడుతు నామని వైద్యుడిని అడుగుతుంటే మా దగ్గర మందులు లేవు నిధులు లేవు ఏం చేయమంటారు బయట ప్రైవేటు తాటిపాక క్లినిక్ కెళ్ళి తెచ్చుకోండి లేకపోతే మానేయండి ఇదే సమాధానం చెబుతున్నారని సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండరని పలువురు రైతులు వాపోతున్నారు పశువర్ధక మంత్రిత్వ శాఖ ద్వారా కోట్లాది రూపాలు నిధులు మంజూరు చేస్తున్న రైతులకు పశువైద్య నిమిత్తము రైతులకు ఖర్చు పెట్టరా కనీసం మందులైన ఇవ్వరా ఏమిటి దౌర్భాగ్యం అని రైతులు ఆవేదన చెందుతున్నారు గత 5 సంవత్సరాలు నుంచి ఈ ఆసుపత్రి ఇక్కడ సిబ్బంది వారి ఇష్టానుసారంగా వారు వ్యవహరిస్తున్నారని ఈ ప్రభుత్వ ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉంటుందని వాన వస్తే బురద మయంగా మారుతుందని ఇక్కడ ఆసుపత్రిలో పశువులకు కనీసం రక్షణగా ఆసుపత్రి చుట్టూరు ప్రహరీ కూడా లేకుండా పోయిందని కనీసం ఆసుపత్రికి రంగులు కూడా లేవని ఇక్కడ వైద్య సిబ్బంది ప్రైవేట్ క్లినిక్ లు దగ్గరే కనపడతారు తప్ప ఈ ఆసుపత్రి దగ్గర వచ్చిన రైతులకు అందుబాటులో ఉండరని ఇప్పటికైనా ఈ ఆసుపత్రి తీరు వైద్యులు వైద్య సిబ్బంది తీరు మార్చాలని రైతులకు అందుబాటులో వైద్యులు వైద్య సిబ్బంది ఉండే టట్టు ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు

# పోరులో కదం తొక్కిన యువత







**బాపట్ల - నవభూమి :** బాపట్లలో యువత పోరులో యువత పెద్ద ఎత్తున కదం తొక్కారు. బాపట్ల రథంబజార్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీతో ప్లాకార్డులు ప్రదర్శిస్తూ నినదించారు. ఈ సందర్భంగా వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగ చందన్‌నాగ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు యువతకు ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఏడాదిగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని ప్రభుత్వం డీఎస్సీ పేరుతో కాలయాపన చేస్తోందన్నారు. లక్షాధిమంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే ఉన్న ఉద్యోగాలను పీకేసేందుకు కూటమి సర్కారు చూస్తోందన్నారు.నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఒక రూపాయి కూడా నిరుద్యోగులకు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఎవరైన ప్రశ్నిస్తే వారిపై కేసులు మోపి జైళ్ళకు పంపుతున్నారని దుయ్యబట్టారు.ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి కాలయాపన చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు తప్పక గుణపాఠం ఇస్తారన్నారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున మాట్లాడుతూ ప్రతిక్షాల గొంతునొక్కే ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం మానుకోవాలని పేర్కొన్నారు. నేడు యువత ఉద్యోగాలులేక అల్లాడుతుంటే ఇచ్చిన వాగ్దానాలను పెడచెవిన పెట్టి ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందన్నారు. యువతను ఒక పక్కన మోసం చేసిన చంద్రబాబునాయుడు రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించకుండా ఘోరంగా మోసం చేశాడని దుయ్యబట్టారు. మామీద ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండంటూ మేరుగ ఆగ్రహం వ్యక్తం చేశారు.బాపట్ల పార్టీ సమన్వయకర్త కోన రఘుపతి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోపై ప్రతిపక్షంగా మేము నిలదీస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ముందుకు ఇచ్చిన సూపర్సిక్స్ హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. 50సంవత్సరాలకే బీసీలకు పెన్షన్ ఇస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు ఉన్న పెన్షన్లు తొలగించేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. స్థానిక నాయకులు సముద్రాన్ని సైతం కబ్జా చేస్తుంటే అధికారులు మౌనంగా ఉండిపోతున్నారని పేర్కొన్నారు. రేపల్లె సమన్వయకర్త ఈవూరి గణేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ ఇవ్వకపోవటంతో విద్యార్థులకు కళాశాలల యాజమాన్యం హాలుటిక్కెట్లు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను సైతం పట్టించుకోకపోవటంతో అవి శిధిలావస్థకు కళాశాలలను సైతం పట్టించుకోకపోవటంతో అవి శిధిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. ఎంతో మందికి వైద్య పరంగా అవకాశాలను కల్పించే మెడికల్ కళాశాలలను పట్టించుకోకపోవటం చూస్తుంటే పేదోడికి వైద్యం అక్కరలేద న్నట్లు ఉందన్నారు. ప్రభుత్వ వైఫలాలను ఎండగట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టే కోడిపందెలు, పేకాట స్థావరాలకు అనుమతులు ఉంటాయి గానీ, శాంతియుతంగా యువత. నిరుద్యోగులు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనుమతులు ఇవ్వకపోవటం బాధకరమన్నారు. పోలీసులు తమ తీరును మార్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గ్రామస్థాయి నుంచి నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ప్రభుత్వ వైఖరీ సరిగాలేదన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత చూస్తూ ఊరుకోదని దుయ్యబట్టారు. నిరుద్యోగులు ఉపాధి కోసం ఒక పక్కన ప్రశ్నిస్తేంటే వారిపై అక్రమ కేసులు బనాయించటం సరికాదన్నారు. అమ్మ ఒడికి బదులుగా తల్లికి వందనం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అర్హుల్కెన వారికి పంగనామాలు పెట్టే పనిలో ఉందన్నారు. యువత ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉందని తెలుసుకుని వాటిని అణిచివేసేందుకు చర్యలు తీసుకుంటుందని దుయ్యబట్టారు. అనంతరం యువత సమస్యలను పరిష్కారించాలని నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌కు వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్ర ఇచ్చేందుకు కూడా అనుమతి ఇవ్వకపోవటంతో ఎట్టకేలకు పదిమంది నాయకులు లోనికి వెళ్ళి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్బాబు,కోకి రాఘవరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ నక్కా వీరారెడ్డి, సెక్రటరీదొంతిబోయిన జయభారత్రెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, జిల్లా అధికారప్రతినిధి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాదరెడ్డి, శంకర్రెడ్డి, దొంతిబోయిన జయభరతరెడ్డి,షేక్.సయ్యద్ పీర్, శాయిల మురళి, చల్లా రామయ్య, నియోజకవర్గ అధ్యక్షులు దొంతిబోయిన ఏడుకొండలరెడ్డి, మధు, మండల, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఉరబిండి గోపినాథ్, రవితేజ, చిక్కాల సాగర్, షేక్. మౌలాలి, గోపి, నాయకులు వడ్డిముక్కల డేవిడ్, మహ్మదహుస్సేన్,జోగి రాజా, నర్రావుల వెంకట్రావు,మోర్ల సముద్రాలగౌడ్.గంగిశెట్టి రత్తయ్య, ఎంపిపి చిన్నపోతుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల సాకారం



**పర్చూరు, నవభూమి:-**ఎంతో కాలంగా క్రీడాప్రాంగణం కోసం ఎదురు చూస్తున్న క్రీడాకారుల కల సాకారమైంది. పర్చూరులో రూ.2కోట్ల పైచిలుకు నిధులతో ఏర్పాటు చేసిన మినీ స్టేడియం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. గ్రామీణ క్రీడాకారులకు నైపుణ్యాన్ని పెంపొందించి జాతీయస్థాయిలో తీర్చిద్దాలన్న సంకల్పం తో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగా నియోజక వర్గ కేంద్రంలో క్రీడావికాస కేంద్రం నెలకొల్పేలా నాటి టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా రూ.2కోట్ల నిధులలో 2018 జూన్‌లో యార్లగడ్డ ఉమాదేవి, యార్లగడ్డ రామనాథంబాబు అందించిన ప్రాంగణంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అయితే నిర్మాణ పనులు పూర్తి అయ్యే దశలో 2019లో ఎన్నికలు రావడంతో వైకాపా ప్రభు త్వం అధికారం చేపట్టింది. దీంతో స్టేడియం నిర్మాణం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కొద్దిపాటి నిధులు కేటాయించి వినియోగంలోకి తీసుకువచ్చే క్రీడాప్రాంగణం ముళ్లచెట్లు చిల్లచెట్లతో నిరుపయోగం గా మారింది. కోట్లు వెచ్చించి క్రీడాకారుల కోసం నిర్మించిన ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం గత ఐదేళ్ల వైసీపీ ప్రాలనలో నిర్లక్ష్యానికి గురైంది. కనీసం ప్రారంభానికి కూడా నోచుకోక నిరుపయోగంగా మారింది. ప్రజాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రీడా వికాస కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టిసారించారు. దీనిలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) ఆధ్వ ర్యంలో రూ.25లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో అత్యాధునిక సదుపాయాలతో ప్రాంగణం రూపుదిద్దుకుంది. టార్పాలిన్, విద్యుత్, క్రీడాకారులు వేచి ఉండే గదులతోపాటు, మెరుగైన వసతులు కల్పించే విధంగా స్టేడియాన్ని తీర్చిదిద్దారు.రేపు ప్రారంభోత్సవం క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన ఎన్టీ ఆర్ మినీ స్టేడియం పూర్తిస్థాయి నిర్మాణం పూర్తయ్యింది. ఈ నెల 22న స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, శాప్ చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఏర్పాట్లుకు సంబం?ధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.

## ఏడాదైనా.. పూడ్చరా?



**సీతంపేట నవభూమి:-**గత ఏడాదిలో కురిసిన భారీ వర్షాలకు సీతంపేట ఏజెన్సీలోని గొయిది సమీపంలో ఉన్న గుమ్మగెడ్డ రిజర్వాయర్‌కు గండి పడింది. అయితే ఇంతవరకు దానిని పూడ్చలేదు. దీంతో గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాగునీటికి కటకటలాడుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పనులెలా చేపట్టాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గండి కారణంగా రిజర్వాయర్‌లోని నీరు బయటకు పోవడంతో గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గండిని పూడ్చి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు 320 ఎకరాలకు సాగునీరు గుమ్మగెడ్డ రిజర్వాయర్ కింద ఏజెన్సీలోని 320 ఎకరాలు సాగవుతున్నాయి. గొయిది, నారాయణదాస్‌పేట, కొండపేట, పత్తికగూడ, కిండంగి గ్రామాల్లో గిరిజన రైతులకు చెందిన భూములకు ఈ రిజర్వాయర్ నుంచి వచ్చే నీరే ఆధారం. ఆ భూముల్లో ఎక్కువగా వరిని పండిస్తున్నారు. అయితే గత ఏడాదిలో ఈ గుమ్మగెడ్డ రిజర్వాయర్‌కు గండి పడింది. అప్పట్లో పంట భూములన్నీ నీటమునిగాయి. ఆ తర్వాత గిరిజన రైతులకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గండిని పూడ్చాలని ఏడాది కాలంగా రైతులు కోరుతున్నా.. అటు ఐటీడీఏ కానీ ఇటు ఇరిగేషన్‌శాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. అప్పట్లో సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు రిజర్వాయర్‌ను పరిశీలించి గండి పూడ్చేందుకు అంచనాలు వేశారు. కానీ ఇంతవరకు పనులు మాత్రం ప్రారంభించలేదని రైతులు కొండగొర్రి త్రినాథరావు, సింహాచలం, తోరిక దుర్గారావు, రంగారావు, సరస్వతి, ,శంకర్రావు, శరత్, నారాయణ తదితరులు వాపోయారు.పనులు ప్రారంభించాలి గుమ్మగెడ్డ రిజర్వాయర్‌కు పడిన గండిని పూడ్చాలి. దాని గేటుకు రెండు షట్టర్లు బిగించి, జలాశయంలో సిల్క్ తీయాలి. రిజర్వాయర్ గట్టుపై జంగిల్ క్లియరన్స్ వంటి పనులు చేపట్టాలి. రిజర్వాయర్‌లో సిల్క్ ఎక్కువగా పేరుకుపోవడంతో నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. త్వరితగతిన పనులు ప్రారంభించకుంటే ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగునీటికి ఇబ్బందులు తప్పవు.

## సునీల్ కుమార్ ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు

**కడప-నవభూమి:-**వైఎస్ జగన్ బాబాయి, మాజీ మంత్రి వివేక హత్యకేసులో ఏ2 నిందితుడు సునీల్ కుమార్ ఫిర్యాదు కేసుకు సంబంధించి పులివెందుల పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. రెండు రోజుల క్రితం సునీల్ కుమార్ తన కుటుంబంతో కలిసి కారులో వెళుతుండగా కొందరు యువకులు వెంబడించి దాడికి యత్నించారంటూ సునీల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి, విచారించిన అనంతరం పవన్ కుమార్, లోకేష్ రెడ్డిలతో పాటు మరో వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పవన్ కుమార్, లోకేష్ రెడ్డిలు ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులుగా గుర్తించారు. కాగా ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులవల్ల తనకు ప్రాణహాని ఉందని ఇప్పటికే ఎస్పీ, పులివెందుల పోలీసులకు పలుమార్లు సునీల్ కుమార్ యాదవ్ ఫిర్యాదు చేశాడు. ప్రస్తుతం బెయిల్‌పై వచ్చి పులివెందులలో ఉంటున్నాడు.కాగా ఎంపీ అవినాశ్ రెడ్డి అనుచరులు శనివారం రాత్రి హల్ చల్ చేశారు. వివేకా హత్య కేసులో ఏ2 నిందితుడు సునీల్ కుమార్ యాదవ్‌ను వెంబడించారు. పులివెందులలో తన కుటుంబంతో కలిసి గుడికి వెళ్లి తిరిగి వెళ్తుండగా సునీల్ కారును అవినాశ్ అనుచరులు అనుసరించారు. దీంతో ఆందోళన చెందిన సునీల్ పులివెందుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అవినాష్ అనుచరుల నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరుతూ డీఎస్పీకి విజ్ఞప్తి చేశాడు.



## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**రాజమహేంద్రవరం-నవభూమి :** సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లని 45రోజులగా నిరసన దీక్షలు చేస్తున్న మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. కార్మికులు వారి కుంటుంబాల తో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఓ కార్మికుడి భార్య ఎస్.సుధారాణి మాట్లాడుతూ తన భర్తకు నెలకు రూ.15 వేలు జీతమని, రూ.2 వేలు కటింగ్‌లు పోను రూ.13 వేలు చేతికి ఇస్తున్నారని, ఈ మొత్తాన్ని ఇంటి అద్దె, కరెంట్ బిల్లు, నిత్యావసరాలు, పిల్లల చదువులకు సర్దలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే ప్రభుత్వం ఉద్యోగమే అయినా జీతం అరకొరేనని అన్నారు. ఉద్యోగి వై.సత్తిరాజు మాట్లాడుతూ దివ్యాంగుడైన తన కుమారుడికి 2014-19లో నాటి సీ ఎం చంద్రబాబు దివ్యాంగ పెన్షన్ ఇచ్చే వారని 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక దానిని తొలగించారన్నారు. ఇటు జీతాలు పెం చక అటు పింఛన్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్మికుల పిల్లలు పవన్, చం ద్రశేఖర్ మాట్లాడుతూ తమ తండ్రులు ప్రభుత్వ ఉద్యోగులనే కారణంతో చదువుకుంటున్న తమకు తల్లికి వందనం సొమ్ములు పడలేదన్నా రు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమ కుటుంబాలకు అందడం లేదన్నారు.

## వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం ఎదురుచూపులు

**మర్రిపాడు-నవభూమి** మర్రిపాడు మండల పరిధిలోని గ్రామాలలో వృద్ధాప్య, వితంతు పింఛన్ల కోసం అర్హత కలిగిన వారు నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. వయోభారం కారణంగా పనులు చేసుకోలేక, చేతిలో డబ్బులు లేక వారి జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో చివరి ఏడాది నుంచి కొత్త పెన్షన్‌లు అందించడం నిలిపివేశారు. అంటే సుమారు కొన్ని నెలల నుంచి అర్హత సాధించిన వారు ఎవరూ పెన్షన్ అందుకోలేక పోతున్నారు. గ్రామాలలోని మహిళలు తమ భర్తలను పోగొట్టుకుని వితంతు పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు వృద్ధాప్యంలోకి ప్రవేశించి పెన్షన్ కు అర్హత ఉండి ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త పెన్షన్ దరఖాస్తులు చేసుకునే అవకాశం కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. పాత పెన్షన్‌లలోనే అనర్హులు ఉన్నారనే ఆలోచనతో వాటి తొలగింపుపై దృష్టి పెట్టింది. కానీ పెన్షన్ లేకుండా చనిపోయిన వారి భార్య లేక భర్తలకు వితంతు పెన్షన్, మరియు అర్హత కలిగి ఉన్న వృద్ధాప్య పెన్షన్ రాని వారి పై ఇంకా ద్రుష్టి సారించక సైట్ ఓపెన్ కాక,ఆప్షన్ లేక దరఖాస్తులు ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమాయ్యాయి.గత ప్రభుత్వ హయాంలోనే 2023 జూలై నుంచి డిసెంబరు వరకు పింఛన్‌ల కోసం కొందరు దరఖాస్తులు మండలంలోని సచివాలయాల్లో పెండింగ్‌లో వున్నాయి. తర్వాత ఎన్నికల కోడ్ కారణంగా సైట్‌ను క్లోజ్ చేసేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దరఖాస్తులు తీసుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భర్త చనిపోయిన వెంటనే వింతంతు పింఛన్ మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే ఇది గత సంవత్సరం డిసెంబరు నుంచి మాత్రమే పరిగణనలోకి తీసుకుంది. ఈ కారణంగా 16 నెలల ముందు భర్తను కోల్పోయి న వారికి మాత్రం పింఛన్లు అందడం లేదు అర్హులైన వారికి పింఛన్‌లు ఎప్పుడు అందజేస్తారని వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్నారు.కూటమి ప్రభుత్వం వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ.3 వేల నుంచి రూ. 4 వేలు చేయడం వారికి ఎంతో మేలు చేకూర్చింది. ఈ మొత్తంతోనే వారు జీవనం సాగిస్తున్నాయి. ఖర్చులు పెరిగిపోవడంతో వైద్యం ఖరీదు కావడం ఇదే ఆసరాగా మారింది. అర్హులకు చేతిలో సొమ్ములు లేక బయట వ్యక్తుల వద్ద చేతులు చాపాల్సిన పరిస్థితి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు పింఛన్లు ఇప్పించాలని చాలా మంది ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి విజ్ఞప్తి చేస్తున్న. ప్రజా స్పందనలోను దరఖాస్తులు ఇచ్చిన ప్రభుత్వం నుంచి తగిన ఆదేశాలు రాలేదని అధికారులు చెప్పడం గమనార్హం.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన వృద్ధాప్య, వితంతు పింఛన్ల అర్జీదరులను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి గత మూడు సంవత్సరాలు గా అర్హత కలిగి పెన్షన్ అందక ఆగచాట్లు పడుతున్న వృద్ధాప్య, వితంతు పెన్షన్ అర్జీ దారులను ఆదుకోవాలని మర్రిపాడు మండల వాసులు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## 'బోరు'మంటున్నారు!



**రాజమహేంద్రవరం-నవభూమి:-** వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్ చిన్న సన్నకార రైతులకు అందకపోవడంతో విద్యుత్ బోర్లు ఉన్న రైతుల వద్ద కొనుగోలు చేసుకోవా ల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉచిత విద్యుత్ అమ ల్లోకి వచ్చినప్పటి నుంచీ ఇదే పరిస్థితి. దీంతో బోర్లు ఉన్న రైతులు తోటి రైతుల నుంచి రూ.వేలు వసూలు చేస్తున్నారు. డబ్బివ్వకపోతే నీళ్లివ్వడంలేదు. జిల్లాలో వర్షాధారం, బోర్ల సహ కారంతో జరిగే మెట్ట ప్రాంత వ్యవసాయంలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఒకటి కాదు మూడు పంటలు పండించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితు లు అందుకు అనుకూలంగా లేవు.జిల్లాలో 45,906 బోర్లు జిల్లాలో మొత్తం 45,906 వ్యవసాయ విద్యు త్ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ సరఫరా అవు తోంది. మెట్టప్రాంతంలోనే ఎక్కువగా ఉన్నా యి.విద్యుత్ వినియోగించుకున్నందుకు రోజు కు కేవలం రూ.1 వంతున ఏడాదికి రూ.365 మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది.గతంలో వర్షం వచ్చి చెరువులు నిండితేనే ఆయా ప్రాంతాల్లో సాగయ్యేది. ఒక్క పంట పండే పరిస్థితి కూడా కష్టంగానే ఉండేది. తర్వాత ప్రభుత్వం ఉచిత వ్యవసాయ విద్యుత్‌ను అమల్లోకి తెచ్చాక మెట్ట ప్రాంతంలో రెండు పంటలు పండే పరిస్థితి ఏర్పడింది. కానీ ఇదంతా బోర్లు సొంతంగా వేయించుకునే రైతులకే ఉపయో గపడింది.బోర్లు తవ్వించుకోలేని చిన్న రైతులు ఇప్పటికీ సాగుకు ఇబ్బంది పడుతున్నారు.మన జిల్లాలో ఎత్తిపోతల పథకాలకు కొదువ లేదు. పుష్కర, కాటవరం, వెంకటనగరం, తొర్రేడు ఇలా అనేక ఎత్తిపోతల పథకాల ద్వారా గోదావరి నీటిని ఆయా కాలువల్లోకి తోడి, వాటిని ఆయా ప్రాంతాల పొలాలకు సాగు నీరందేలా చేయడం లక్ష్యం. కానీ వీటి నిర్వ హణ సరిగ్గా లేకపోవడంతో పొలాలకు సాగు నీరందడం గగనంగా మారింది. దీంతో చిన్న సన్నకారు రైతులు సాగుకు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. జిల్లాలో ఖరీఫ్ 2025 పంట కాలానికి సంబంధించి 80.918 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగుచేస్తారు.అందులో 77,820 హెక్టార్లలో వరి, 2,595 హెక్టార్లలో మినప, 181 హెక్టార్ల ప్రత్తి, వేరుశనగ తదితర రకాలు సాగు చేస్తారు. జిల్లాలో సుమారు 43 వేల బోర్ల ఆధారంగానే ఎక్కువ పంటలు సాగయ్యే పరిస్థితి ఉంది. ధవళేశ్వరం బ్యారేజి నుంచి వేమగిరి, కడియం మీదుగా వెళ్లే కాలువ ద్వారా జిల్లా పరిధిలో కొంత మేర మాత్రమే పంట సాగవుతోంది. నిడదవోలు నియోజక వర్గంలో కొంత సాగవుతోంది. మిగతా ప్రాం తాల్లో కొద్ది గానే ఉపయోగం. ముఖ్యంగా రాజానగరం, రాజమహేంద్రవరం రూరల్, గోపాలపురం, కొవ్వూరు వంటి నియోజకవర్గాలలో బోర్ల మీదే వ్యవసాయం చేస్తున్నారు. గోకవరం, కోరుకొండ మండలాల్లో ఇప్పటికీ ఎక్కువ ప్రాంతాల్లో ఒకే పంట సాగు చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు ఎత్తిపోతల పథకాలు ఉన్నా నిరుపయోగంగా ఉండడంతో చిన్నసన్నకారు రైతులకు నీరందక సాగుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజానగరం మండలం కల్వచర్లలో కొంత మంది రైతులకే బోర్లు ఉన్నాయి. దీంతో ఇక్కడ బోర్లు ఉన్న రైతులు ఇతర రైతుల వద్ద ఇప్పటి వరకూ ఎకరానికి రబీ, సార్వా (ఖరీఫ్) రెండు పంటలకు రూ.10 వేలు తీసుకునే వారు. ఇటీ వల కల్వచర్లలో ఒక రైతు ఎకరానికి రూ.15 వేలు ఇస్తేనే తన బోరు నుంచి నీరు ఇస్తానని చెప్పడం గమనార్హం. దీంతో చిన్న రైతులు బిత్తరపోతున్నారు. ఇక్కడ ఒక పంట సాగుకు పుష్కర కాలువ ఉపయోగపడుతుంది. గోదా వరికి వరద తగిలిన తర్వాత పుష్కర ఎత్తి పోతల ద్వారా ఈ కాలువలోకి నీరొస్తుంది. ఈ సీజన్‌లో బోరుతో పని ఉండదు. సార్వాలో అయితే బోరు తప్పదు.

# విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

- తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి
- మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది
- ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్
- విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్
- నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది








**నవభూమి- బాపట్ల :** విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్,సైన్స్ ల్యాబ్,బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ,కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌తో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో,మహేశ్వరహ అంటారు.పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు మన జీవితంలో గురువులు కీలకపాత్ర వహిస్తారు.నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్‌లో చదివాను. ఆనాడు ఉన్న మా ఉపాధ్యాయులు కానివ్వండి,ఇంటర్ లిటిల్ ఫ్లవర్ లో చదివినప్పుడు ఆనాడు ఉన్న అధ్యాపకులు కానివ్వండి,మా గురువుగా ఉన్న ప్రొఫెసర్ రాజ్ రెడ్డి కానివ్వండి,ఇప్పుడు కూడా నా జీవిత ప్రయాణంలో ఎంతోమంది గురువులు నాకు సలహాలు,సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందన్నారు.- మనం అందరం తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి మన జీవితంలో అన్ కండిషనల్ గా మనల్ని ప్రేమించేది మన తల్లి. ఈ రోజు పెద్దలు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు సుందర్ పిచాయ్ గురించి చెప్పారు. నేను నిజంగానే ఆశ్చర్యపోయా. సుందర్ పిచాయ్ కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారు. తల్లుల త్యాగల వల్ల మనం చదువుకోగలుగుతున్నాం. తల్లుల త్యాగాల వల్ల మనం ఈ రోజు ఈ స్థాయికి వస్తున్నాం. అందుకే మనం తల్లులను గౌరవించాలి. ఇల్లు దాటే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకుని బయలుదేరాలని ఇక్కడ ఉన్న పిల్లలను కోరుతున్నా.పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాలి ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది. పెద్దలు డాక్టర్ వెంకటేశ్వరరావు గారి నాయకత్వంలో ఈ రోజు ఈ సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతానికి ఏకంగా ఒక సైనిక్ స్కూల్ ను తీసుకురావడం జరిగింది. నేను బలంగా నమ్మేది పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. విద్య వల్లే మన జీవితాల్లో అద్భుతమైన మార్పులు వస్తాయి. ఆనాడు విజనరీ వ్యక్తి దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి తండ్రి దగ్గుబాటి చెంచురామయ్య గారు విద్య శక్తి ఏంటో తెలుసుకుని 1980ల్లోనే అద్భుతమైన విద్యాసంస్థలను ఏర్పాటుచేశారు. ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలను ఏర్పాటుచేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆనాడు నాణ్యమైన విద్యను అందించడం జరిగింది. ఈ రోజు ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు మా పెదనాన్న గారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి గారు, తమ్ముడు హితేష్, చెల్లి నివేదిత పేరిట అద్భుతమైన స్కూల్స్ ను ఏర్పాటుచేశారు. కేజీ నుంచి పీజీ వరకు అద్భుతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం ఈ రోజు పనిచేస్తోంది. ఏ ఏడాది నుంచి సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేశారు.నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉంది పెదనాన్న అధికారంలో ఉన్నా, లేకపోయినా అహర్నిశలు ప్రజల కోసం పనిచేయాలన్న మంచి ఆలోచనతో ఈ రోజు సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం జరిగింది. గతంలో ఆయన ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. ఈనాడు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ రోజు సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు మూడో తరం కూడా వచ్చింది. ఆ మూడో తరం పేరే హితేష్. తాత, తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకెళ్తున్నారు. నాణ్యమైన విద్య నిరుపేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో హితేష్ పనిచేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. మీకు అండగా నిలబడతాం. ప్రభుత్వ పరంగా సహకరిస్తాం. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాం.మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది సైనిక్ స్కూల్ గురించి మాట్లాడినప్పుడు నాకు గుర్తుకువచ్చేది పహల్గాం ఉగ్రదాది ఘటన. శత్రువులను ప్రధాని మోదీ గారు ధీటుగా ఎదుర్కొన్నారు. వారికి సరైన గుణపాఠం చెప్పారు. మన సైనికులు మనకోసం నిలబడుతున్నారు. మనకోసం పోరాడుతూ జవాన్ మురళీనాయక్ చనిపోయారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను నేను పరామర్శించాను. ఆ కుటుంబానికి ఆయన ఒక్కరే బిడ్డ. ఆర్మీలోకి వద్దని తల్లిదండ్రులు చెప్పినా దేశానికి సేవ చేస్తానని వెళ్లాడు. ఒకవేళ చనిపోతే దేశం మొత్తం కుటుంబానికి అండగా నిలుస్తుందని చెప్పిన వ్యక్తి మురళీ నాయక్. సైనికుల త్యాగాల వల్లే నేడు మనం సురక్షితంగా ఉండగలుగుతున్నాం. ఇలాంటి అద్భుతమైన సైనికులను అందించేందుకే సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేశారు. మన ప్రాంతాల నుంచి వెళ్లిన సైనికులు తిరిగివచ్చినప్పుడు వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇది మరువకూడదు. విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి ఇక్కడ పిల్లలను చూస్తుంటే దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా ఇస్తాడు. ఒక్క ఎగ్జామ్ లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనం భయపడాల్సిన అవసరం లేదు. జీవిత ప్రయాణంలో మనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాం. మనందరం రోడ్ లెస్ ట్రావెల్ ఎంచుతకోవాలి. కష్టమైన మార్గమైనా ఎంచుకోవాలి. 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని నేను పోటీచేశా. మొదటిసారి ఓడిపోయాను. రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు. గెలుపే లక్ష్యంగా పెట్టుకుని పనిచేశా. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి.బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి రెండో సాహసోపేత నిర్ణయం విద్యాశాఖ తీసుకోవడం. చాలామంది వద్దన్నారు. ఛాలెంజ్ లు అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఛాలెంజ్ లు స్వీకరిస్తా. ఏపీలో ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని చెప్పడం జరిగింది. విద్యాశాఖలో సంస్కరణలు తీసుకువచ్చాం. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. పిల్లలు ఛాలెంజ్ లను నవ్వుతూ స్వీకరించాలి. విశాఖలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 3 లక్షల మందికి పైగా యోగసనాలు వేసి గిన్నీస్ రికార్డ్ సాధించాం. ఇందుకు మంత్రుల సంఘం ఛాలెంజ్ గా తీసుకుని పనిచేశాం. యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నాం. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి. దేశంలో మార్పు కోసం కష్టపడాలి. రాజకీయల ద్వారా ఆ మార్పు తీసుకురావాలి. బాగా చదవండి. జీవితంలో సెటిల్ అయి దేశానికి సేవ చేసేందుకు తిరిగి రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నానన్నారు.అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తదితరులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎమ్ కొండయ్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ, బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ తదితరులు పాల్గొన్నారు.

# కదలక తప్పదు!

**విజయనగరం, నవభూమి:-**సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయనుంది. ఈ నెల 30లోగా ప్రక్రియను పూర్తిచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. జిల్లాలో 626 సచివాలయాలు ఉన్నాయి. ఇందులో గ్రామ సచివాలయాలు 530, వార్డు సచివాలయాలు 96 ఉన్నాయి. వాటిలో 5,781 మంది వరకూ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో మూడో వంతు ఉద్యోగులకు స్థానచలనం జరగనుంది. ఈ లెక్కన జిల్లాలో 3 వేల మంది సచివాలయ ఉద్యోగులకు బదిలీ కానుంది. వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల బాధ్యతను మునిసిపల్ కమిషనర్లకు, గ్రామ సచివాలయ ఉద్యోగుల బదిలీ బాధ్యతను ఎంపీడీవోలు, జిల్లా పంచాయతీ అధికారులకు అప్పగించారు. ఇప్పటికే ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి? ఎవరెవరు ఎక్కడ పనిచేస్తున్నారు? సొంత మండలాల్లో పనిచేస్తున్నవారు ఎందరు? ఇలా అందరి సర్వీసులకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నారు. ఉద్యోగుల ఎంపిక సమయంలో జరిగిన విధంగానే.. ఇప్పుడు బదిలీల్లో కూడా ఉమ్మడి జిల్లాను ప్రాతిపదికగా తీసుకుంటున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది.రెండూ ఒకేసారి..సచివాలయాల హేతుబద్ధీకరణతో పాటు బదిలీల ప్రక్రియ ఒకేసారి చేపట్టాలని ప్రభుత్వం చూస్తోంది. ఇప్పటికే జనాభాకు అనుగుణంగా సచివాలయాలకు కేటగిరీలను ఇచ్చారు. వీటి పరిధిలో ఆరుగురు నుంచి 8 మంది ఉద్యోగులు ఉంటారు. 31 మే 2025 నాటికి ఒకేచోట ఐదేళ్లు సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగికి తప్పనిసరిగా బదిలీ జరగనుంది. జూలై 10లోగా హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో ఉద్యోగుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వరు. దంపతులిద్దరూ సచివాలయ ఉద్యోగులైతే ఒకే ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఓపెన్ హార్ట్ సర్జరీ, క్యాన్సర్, కిడ్నీ మార్పిడి, న్యూరో సర్జరీ, కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు పొందిన వారు, 40 శాతానికి పైగా వైకల్యం పొందిన వారు, మానసిక దివ్యాంగులైన పిల్లలు ఉన్నవారు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లుగా పనిచేసిన వారికి మాత్రం బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కాగా, బదిలీల నేపథ్యంలో సచివాలయ ఉద్యోగులు సిఫారసు లేఖల కోసం ఎగబడుతున్నారు. స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు, నేతల సాయంతో ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. వారికి నచ్చిన చోటకు బదిలీ చేయాలని కోరుతున్నారు. దీనిపై ఎమ్మెల్యేలు సైతం సానుకూలంగా స్పందిస్తున్నట్లు తెలుస్తోంది.పారదర్శకంగా బదిలీలు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మార్గదర్శకాలు సైతం జారీచేసింది. ఈ నెల 30లోగా ప్రక్రియ పూర్తికానుంది. సొంత మండలాల్లో పోస్టింగులు ఉండవు. పూర్తిగా పారదర్శకంగా ప్రక్రియ పూర్తిచేస్తాం.




## ఇదేం తీరు?




**విజయనగరం నవభూమి:-** విజయనగరంలోని జేఎన్‌టీయూ మరో వివాదస్పద నిర్ణయం తీసుకుంది. గత 12 ఏళ్లుగా కళాశాలలో వివిధ సివిల్ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌ను కాదని, నిబంధనలకు వ్యతిరేకంగా కొత్త కాంట్రాక్టర్లను రంగంలోకి దింపింది. వారికే సివిల్ పనులు అప్పగించేందుకు నిర్ణయం తీసుకుంది. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి జేఎన్‌టీయూలో సివిల్ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది. అయితే, ఈ నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో టెండర్ పొందిన పాత కాంట్రాక్టర్‌ను కాదని, ఈ ఏడాది సివిల్ పనుల కాంట్రాక్ట్‌ను కొత్తవారికి ఇచ్చేందుకు జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. అదేంటని అడిగితే ఇది కమిటీ నిర్ణయమని చెబుతున్నారు. త్రీమ్యాన్ కమిటీలో వీసీ, రిజిస్ట్రార్, ఈఈలు ఉన్నారు. ఆన్‌లైన్ టెండర్ ఖరారు చేసి, డాక్యుమెంట్లు సమర్పించిన తరువాత సదరు కాంట్రాక్టర్‌ని తొలగించే అధికారం కమిటీకి ఉందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై పాత కాంట్రాక్టరు న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచా రం. ఈ విషయమై విశ్వవిద్యాలయం ఈఈ వేణుగోపాలరాజుని వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించగా ఆయన అందుబాటులో లేరు.వరుస వివాదాలు..ప్రస్తుతం విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ వీసీ లేరు. ఇన్‌చార్జి వీసీగా ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి కొనసాగుతున్నారు. అయితే, జేఎన్‌టీయూ తీసుకుంటున్న నిర్ణయాలు వివాదస్పదమవుతున్నాయి. గతంలో ఒక సీనియర్ అధ్యాపకుడు బాబులును విజయ నగరం నుంచి కాకినాడకు ఆకస్మికంగా బదిలీ చేశారు. ఇది వివాదస్పదం కావడంతో తిరిగి బదిలీ ఉత్తర్వులు వెనక్కి తీసుకున్నారు. అంతకముందు కళాశాలలో ఔట్ సోర్సింగు ఉద్యోగుల పదోన్నతులు, వారి జీతాలు పెంపు తదితర విషయాలు కూడా వివాదాస్పదమయ్యాయి.